# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 01-02-2025** **సమయం : 3.10 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ 50 లక్షల 65 వేల 345 కోట్ల రూపాయలతో కేంద్ర బడ్జెట్‌ను ఈరోజు లోక్‌సభలో ప్రవేశపెట్టారు.**
2. **సబ్ కా వికాస్ .. అందరి అభివృద్ధే ధ్యేయంగా కేంద్ర బడ్జెట్ ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.**
3. **కొత్త పన్ను విధానం కింద 12 లక్షల రూపాయల లోపు వార్షిక ఆదాయం ఉన్నవారికి ఆదాయపు పన్ను రిబేటు ఉంటుందని కేంద్ర ఆర్థికమంత్రి స్పష్టంచేశారు.**
4. **వ్యవసాయరంగానికి ఊతమిచ్చే నూతన పథకం ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజనను 2025-26 బడ్జెట్‌లో ప్రవేశపెట్టారు.**
5. **కేంద్ర బడ్జెట్‌లో బహుళార్థసాధక పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి 12 వేల 157 కోట్ల రూపాయలను కేటాయించారు.**
6. **దీర్ఘకాలిక వ్యాధులకు ఉపయోగించే 36 రకాల ఔషధాలపై కస్టమ్స్ సుంకాన్ని తొలగిస్తున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి వెల్లడించారు.**

==========================

2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ కేంద్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే ఆమె బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అంతకుముందు ఆమె రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిసి, బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు అనుమతి తీసుకుని పార్లమెంట్‌కు చేరుకున్నారు. అక్కడ కేంద్ర మంత్రివర్గం సమావేశమై బడ్జెట్‌కు ఆమోద ముద్ర వేసింది. అనంతరం వార్షిక బడ్జెట్‌ను నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా తన ప్రసంగాన్ని 'దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్' అంటూ తెలుగు కవి గురజాడ అప్పారావు సూక్తితో ప్రారంభించారు.

..వాయిస్.. 22 సెకన్లు

-------------------------

లోక్‌సభలో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడారు.. సబ్ కా వికాస్ .. అందరి అభివృద్ధే ధ్యేయంగా కేంద్ర బడ్జెట్ ఉందని పేర్కొంటూ...

..వాయిస్... 35 సెకన్లు

---------------------------

కొత్త పన్ను విధానం కింద 12 లక్షల రూపాయల లోపు వార్షికాదాయం ఉన్న వ్యక్తులు ఎలాంటి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. సులభంగా అర్థమయ్యేలా వచ్చేవారం కొత్త ఆదాయపన్ను బిల్లును అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. ఈ బిల్లు ఆదాయ పన్ను విధానాన్ని మరింత సులభతరం చేస్తుందని.. ప్రస్తుత ఆదాయ పన్ను నిబంధనల్లో సగానికి తగ్గిస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి తెలిపారు. టీడీఎస్, టీసీఎస్‌ను కూడా క్రమబద్ధీకరిస్తామని నిర్మలా సీతారామన్ తెలియజేస్తూ..

... వాయిస్...42 సెకన్లు

---------------------------

దేశంలో వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కార్యక్రమాన్ని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. దీని ద్వారా కోటీ 70 లక్షల మంది గ్రామీణ రైతులు లబ్ధి పొందుతారని తెలిపారు. రైతులకు తక్కువ వడ్డీకే రుణాలిచ్చే కిసాన్ క్రెడిట్ కార్డుల రుణ పరిమితి పెంచుతున్నామని చెప్పారు. గోదాములు, నీటిపారుదల, రుణ సౌకర్యాల కల్పన ఉంటుందని నిర్మలా సీతారామన్ వివరిస్తూ...

...వాయిస్..40 సెకన్లు

---------------------------

కేంద్ర బడ్జెట్‌లో బహుళార్థసాధక పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి 12 వేల 157 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు.

అసంఘటిత రంగాలలో పనిచేసే ఆహార పదార్థాలు తదితర డెలివరీ ఉద్యోగులు..... తాత్కాలిక ఉద్యోగులతో పాటు గిగ్ వర్కర్లకు ...గుర్తింపు కల్పించడంతో పాటు ఆరోగ్య బీమా సదుపాయం కల్పిస్తామని కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించారు. ఈ నిర్ణయం వల్ల దాదాపు కోటి మంది ఉద్యోగులకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు.

వీరికి ఈ –శ్రమ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో పాటు ఆరోగ్య బీమా సదుపాయం కల్పించాలని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల గుర్తింపు కార్డులు లభిస్తాయని.. అదే .... సమయంలో ప్రధాన మంత్రి ఆరోగ్య యోజన కింద ఉద్యోగి కుటుంబానికి ఏడాదికి అయిదు లక్షల వరకు ఆరోగ్య బీమా సదుపాయం కల్పిస్తామని మంత్రి వివరించారు.

---------------------------

ఈ రోజు ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి ప్రాధాన్యం ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి భారీ ఊరటను ఇచ్చింది. ప్రాణాలు కాపాడే 36 రకాల మందులను చవకగా ఇచ్చేందుకు సిద్ధమైంది. ఆ ఔషధాలను కస్టమ్స్ సుంకం నుంచి మినహాయిస్తున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి తెలిపారు. క్యాన్సర్‌తో పాటు అరుదైన వ్యాధులతో బాధపడే రోగులకు ఊరటను ఇవ్వడంలో భాగంగా ప్రాణాలు

కాపాడే 36 రకాల మందులపై కస్టమ్స్ సుంకాన్ని తొలగిస్తున్నామని నిర్మలా సీతారామన్ వివరిస్తూ..

...వాయిస్.. 45 సెకన్లు

---------------------------

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఈ రోజు ప్రవేశపెట్టిన 50 లక్షల 65 వేల 345 కోట్ల రూపాయల బడ్జెట్‌లో వ్యవసాయం, ఎమ్ఎస్ఎమ్ఈ రంగం, పెట్టుబడులు, ఎగుమతులను ప్రధానమైనవిగా గుర్తించారు. రక్షణ రంగానికి 4 లక్షల 91 వేల 732 కోట్ల రూపాయలు కేటాయించగా, గ్రామీణాభివృద్ధికి 2 లక్షల 66 వేల 817 కోట్లు, హోంశాఖకు 2 లక్షల 33 వేల 211 కోట్లు, వ్యవసాయ, అనుబంధ రంగానికి లక్షా 71 వేల 437 కోట్లు, విద్యారంగానికి లక్షా 28 వేల 650 కోట్లు, ఆరోగ్యానికి 98 వేల 311 కోట్లు, పట్టణాభివృద్ధికి 96 వేల 777 కోట్ల రూపాయలు కేటాయించారు. ఐటీ, టెలికం రంగాలకు 95 వేల298 కోట్ల రూపాయలు, విద్యుత్‌కు 81 వేల 174 కోట్లు, వాణిజ్య, పరిశ్రామిక రంగాలకు 65 వేల 553 కోట్లు, సామాజిక సంక్షేమానికి 60 వేల 52 కోట్లు, వైజ్ఞానిక విభాగాలకు 55 వేల 679 కోట్ల రూపాయల కేటాయింపులు చేశారు.

---------------------------

విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడానికి రానున్న ఐదు సంవత్సరాలలో 50వేల అటల్ థింకరింగ్ ల్యాబ్‌లను ప్రభుత్వ పాఠశాలలో నెలకొల్పుతామని కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్లో ప్రకటించారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో భారత్ నెట్ కార్యక్రమం ద్వారా బ్రాడ్ బ్యాండ్ సేవలను అందుబాటులోకి తెస్తామని మంత్రి పేర్కొన్నారు భారతీయ భాష పుస్తక్ పథకం ద్వారా పాఠశాల విద్యార్థులకు డిజిటల్ రూపంలో భారతీయ భాషా పుస్తకాలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.

---------------------------

లోక్‌సభలో ప్రవేశ పెట్టిన 2025-26 కేంద్ర వార్షిక బడ్జెట్ సామాన్యుల నుంచి వ్యాపారుల వరకు అందరికి ఆమోదయోగ్యంగా ఉందని రాష్ట్ర పరిశ్రమల సమాఖ్య విజయవాడ జోన్ ఛైర్మన్ డి.వి.రవీంద్రనాథ్ తెలిపారు. విజయవాడలో ఈ రోజు ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదాయ పన్ను చెల్లింపుదారులకు శుభవార్త అందించారని చెప్పారు. ఈ ఆదాయపు పన్ను ప్రకటన మధ్యతరగతి వారికి ఊరట కలిగిస్తుందని రవీంద్రనాథ్ వివరిస్తూ...

...వాయిస్...32 సెకన్లు

---------------------------

రాష్ట్రంలోని పేదలకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పింఛన్లు అందిస్తున్నారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఆయన ఈరోజు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమానికి ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని మంత్రి వెల్లడించారు.

---------------------------

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. దేవదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డితో కలిసి ఈ రోజు ఆయన తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు అందజేశారు. ఆ తర్వాత మంత్రులు శ్రీకాళహస్తి ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన సీఆర్ఓ, పీఆర్ఓ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి సత్యప్రసాద్ పాత్రికేయులతో మాట్లాడుతూ.. ప్రతినెలా మొదటి తేదీనే లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తున్నామన్నారు. దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ధూపదీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలను గుర్తించి వాటిని పునరుద్ధరిస్తున్నామని చెప్పారు.

---------------------------

ప్రతినెలా మొదటి మంగళవారం తిరుమల, తిరుపతి స్థానికులకు కల్పిస్తున్న స్థానిక కోటా దర్శనాల్లో ఈ నెల స్వల్ప మార్పు చేశామని తిరుమల తిరుపతి దేవస్థానం తెలిపింది. ఈ నెల మొదటి మంగళవారం రథసప్తమి పర్వదినం రావడంతో భక్తుల రద్దీ దృష్ట్యా రెండో మంగళవారమైన 11వ తేదీకి స్థానిక కోటా దర్శనాలను మార్పు చేశామని టీటీడీ ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు తిరుమలలోని బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్, తిరుపతిలోని మహతీ ఆడిటోరియంలో ఈ నెల 9వ తేదీన టోకెన్లు జారీ చేస్తామని.. స్థానికులు ఈ మార్పును గమనించి టోకెన్లు పొందాల్సిందిగా టీటీడీ విజ్ఞప్తి చేసింది.

---------------------------

రాష్ట్రంలోని ప్రస్తుత వాతావరణ పరిస్థితులను అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి ఎల్. నారాయణ కొద్దిసేపటి క్రితం ఆకాశవాణి విజయవాడ కేంద్ర ప్రాంతీయ వార్తావిభాగానికి తెలియజేస్తూ......

.....వాయిస్.... 30 సెకన్లు....

=======================